
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 28 జనవరి 2023
5
తిరుపతి



పరీక్షలపై ఎస్వీఎంసీ విద్యార్థులతో ప్రధాని ముఖాముఖి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

పరీక్షలపై చర్చ అనే అంశం మీద భారత ప్రధాని నరేంద్ర మోడీ వైద్య విద్యార్థులు, వైద్య అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం వైద్య కళాశాల విద్యార్థులతో ఢిల్లీ నుంచి ముఖాముఖి చర్చ, ద్వారా పరీక్షలపై చర్చ, భయాందోళనలను ఏ విధంగా ఎదుర్కోవాలో అనే అంశం మీద విద్యార్థులతో చర్చా సమావేశం నిర్వహించారు. ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఇంచార్జ్ డాక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు, పారామెడికల్ విద్యార్థులతో సుమారు 500 మంది విద్యార్థులు శుక్రవారం సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం సుమారు రెండు గంటలు ఢిల్లీ నుంచి ప్రత్యక్ష ప్రసారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అకాడమిక్ డాక్టర్ వసుంధర దేవి ,డాక్టర్ ఫహీమ్ పాల్గొన్నారు.



కుప్పంలో ఉత్సాహపూరితంగా లోకేష్ పాదయాత్ర ప్రారంభం

మార్మోగిన 'యువగళం'

లోకేష్ వెంటే 'పసుపు'దళం
కుప్పంలో 'పాదయాత్ర' ప్రారంభం
ఆశీర్వదించిన మామ బాలకృష్ణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, గుడిపల్లి, కుప్పం

కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ సాగనున్న లోకేష్ పాదయాత్ర శుక్రవారం ఉదయం 11.03 నిమిషాలకు ప్రారంభమయ్యింది. పూజలు, ప్రార్థనల అనంతరం ప్రజలతో మమేకం అవుతూ లోకేష్ ముందుకు కదిలారు. ఆయన వెంటనే వందలాదిగా పసుపుదళం కదిలింది.. హిందూపురం ఎంఎల్ఎ, స్వయానా మామ బాలకృష్ణ,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆశీర్వదించి పాదయాత్రను దగ్గరుండి ప్రారంభింపజేశారు. వేలాదిమందితో భారీ బహిరంగసభ సాగింది. కుప్పం పురవీధుల్లో నారా లోకేష్ 'యువగళం' మార్మోగింది. సినీ హీరో తారకరత్నకు అస్వస్థత మినహాయించి మరే ఇతర చిన్న ఘటన లేకుండా జరగలేదు. హీరో బాలకృష్ణ దగ్గరుండి గ్రీన్‌ఛానల్ ద్వారా కుప్పం నుంచి బెంగుళూరుకు తారకరత్నను తరలించేందుకు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. భయపడాల్సిన అవసరం లేదని టిడిపి శ్రేణులకు తెలిపారు.

భయం తన బయోడేటాలో లేదని, యువతకు హామీ ఇస్తున్నానని, త్వరలోనే యువతకు ప్రత్యేకంగా మ్యానిఫెస్టో తెస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని? ప్రైవేట్ ఎన్ని, స్వయం ఉపాధి ద్వారా ఎన్ని ఉద్యోగావకాశాలు కల్పిస్తామో స్పష్టంగా అందులో ప్రకటిస్తామన్నారు. ప్రతి ఏటా డిఎస్‌సి ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తామనినారా లోకేష్ హామీ ఇచ్చారు. పాదయాత్రలో తొలిరోజు 'కలసికట్టుగా ఉద్యమించి జాదూరెడ్డిని ఇంటికి పంపిద్దాం' అని పిలుపునిచ్చారు. లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. జనం సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర ఎనిమిదిన్నర కిలోమీటర్ల దూరం సాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పులివర్తి నాని, అమర్నాథ్ రెడ్డి, వర్ల రామయ్య, వంగవీటి అనిత, నిమ్మల రామానాయుడు, చినరాజప్ప పాల్గొన్నారు.



విభజన హామీల సాధనకై...

యువత నడుం బిగించాలి

'ప్రత్యేక హోదా' యాత్ర సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - క్యాంపస్

'భారతదేశం గుజరాత్‌కు చెందిన అతి పెద్ద వ్యాపారవేత్తల జాగీరా... ఢిల్లీపై పోరాటానికి యువత నడుం బిగించాలి' అని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా విభజన హామీల సాధనా కమిటీ అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో శుక్రవారం ప్రత్యేక హోదా విభజన హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక సమర యాత్ర శుక్రవారం తిరుపతికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్వీయూలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలసాని శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం అదాని, అంబానీ వంటి బడా వ్యాపారవేత్తల యొక్క జాగీరా అని ప్రశ్నించారు. కేంద్రం యొక్క అత్యుత్తమ వ్యాపార పరిమితులన్నీ ఆ రెండు కంపెనీలకు మాత్రమే అప్పజెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని పోలవరం, కష్ణపట్నం, మల్లవరం, కియా వంటి పరిశ్రమలు అన్నిటినిఆ రెండు కంపెనీలకు అప్పగించడం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల గుజరాత్‌కు ఒక లక్ష 30 వేల కోట్ల రూపాయలను ట్రైన్ రహదారులు, ట్రైన్ ల కోసం ఖర్చు చేశారన్నారు. పార్లమెంటు సాక్షిగా ప్రత్యేక హెూదా విభజన హామీలకు తాము ఎప్పుడూ మద్దతు పలుకుతామని చెప్పిన బిజెపి అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. పాచిపోయిన లడ్డు పవన్ కళ్యాణ్ తమతో పాటు పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న మాట్లాడుతూ అల్ప బుద్ధి వాడికే అధికారం ఇచ్చిన చందాన మోడీ పరిపాలన సాగుతుందన్నారు. ఈ పరిపాలనకు అడ్డుకట్ట వేసేందుకు విద్యార్థులు యువకులు సమిష్టిగా పోరాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఈ సమరస యాత్ర ఓట్ల కోసమో నోట్ల కోసమో చేయలేదని ఆంధ్ర ప్రజల ధనమాన ప్రాణ హక్కుల కోసం చేస్తున్నామన్నారు. ఈ యాత్రను జగన్మోహన్ రెడ్డి జరగకుండా అడ్డుకుంటే హైకోర్టు ద్వారా అనుమతి తీసుకొని 25వ తేదీ అనంతపూర్ లో ప్రారంభించామన్నారు. రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ సమరస యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ ఎఫ్ ఐ జాతీయ మాజీ సభ్యులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి కేసులు అంటే భయపడి హెూదాను పక్కన పెట్టాడని తీవ్రంగా విమర్శించారు. పోలవరం, విశాఖ వంటి ప్రాజెక్టులు, కడప ఉక్కు పరిశ్రమకు విద్యార్థులు యువత పోరాటాల ద్వారా మాత్రమే సాధించుకోగలమని అన్నారు. ఎంతో మంది నాయకులు అధికారం దాహం కోసం ఎన్నికల డ్రామాలు, పగటివేషగాళ్లు రూపంలో మైకులు పట్టుకొని సొంత ప్రయత్నాల కోసం తప్ప రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పోరాడిన వ్యక్తులు రాష్ట్రంలో కనిపించలేదన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హక్కుల కోసం ప్రజల యొక్క ధనమాన అభిమానాల కోసం విద్యా ఆరోగ్య సంస్థలను తీసుకురావడం కోసం ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేడు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమరస యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర, నేతలు లెనిన్ బాబు, మాధవ కష్ణ, చిన్న, చలపతి, రామానాయుడు, సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్, వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న వి.నాగరాజు

గూడూరు మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ అత్యంత పేదలైన కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న గూడూరు మున్సిపల్ కమిషనర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఆర్. లక్ష్మిలు జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారంఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను సిఐటియు జిల్లా నేతలు కలిసి గూడూరు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల గురించి ప్రస్తావించారు. మున్సిపల్ కమిషనర్ విధుల్లో చేరింది మొదలు పారిశుధ్య కార్మికులపట్ల బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని, పండుగ పూట సైతం వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. గత రెండు నెలలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వలేదని, ఏడుగురు కార్మికులకు పది నెలల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వివరించారు. కలెక్టర్ వెంకటరమణారెడ్డి స్పందిస్తూ సమగ్ర విచారణ జరుపుతానని, కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.





ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

తిరుపతి సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ డీజీ శంఖ బ్రత భాగ్చి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలు, రైతు భరోసా కేంద్రాల (ఏర్ బికె) లో ఎరువుల లభ్యత, విక్రయ ధరల గురించి తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తిరుపతి జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె ఈశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు మూడు బందాలుగా ఏర్పడి శుక్రవారం విస్తతంగా తనిఖీలు నిర్వహించారు. కె ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ తిరుపతిజిల్లా గూడూరు, వాకాడు, వెంకటగిరి మండలాల లోని ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలు, రైతు భరోసా కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, తమ పరిశీలనకు వచ్చిన విషయాలను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం అని చెప్పారు. సంబంధిత అధికారులను, రైతులను విచారించి వారి నుండి ఫీడ్ బ్యాక్ తెలుసు కున్నారు.

ఏపీలో 29శాతం బాల్యవివాహాలు : ఫోర్డ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఆంధ్రప్రదేశ్‌ను బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఫోర్డ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టరు జల్లా లలితమ్మ కోరారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం క్రైం, ప్రగతి, ఫోర్డ్ స్వచ్ఛంధ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జల్లా లలితమ్మ మాట్లాడుతూ బాల్య విహహాల్లో దక్షిణ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. తాజా గణాంకాల ప్రకారం ఏపీలో 29శాతం బాల్య విహహాలు జరుగుతున్నాయన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో బాలికల సంఖ్య గణనీయంగా తగ్గుతోందన్నారు. ఏపీలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది పురుషులకు 934మంది మాత్రమే మహిళలు ఉన్నారన్నారు. తమిళనాడులో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. తమిళనాడులో ప్రతి వెయ్యి మంది పురుషులకు 838మంది మహిళలు మాత్రమే ఉన్నారని తాజా గణంకాలు చెబుతున్నాయన్నారు. ఈ గణాంకాలు చూస్తే సమాజంలో మహిళలు ఎంత వివక్షకు గురవుతున్నారో అర్థమవుతోందన్నారు. ఈ పరిస్థితులు మారకపోతే భవిష్యత్తు అంధకారంగా మారడం ఖాయమని అభిప్రాయపడ్డారు. ఆడపిల్లలు లేకపోతే సమాజంలో మనుగడే ఉండదన్నారు. మూఢ నమ్మకాలు, మూఢాచారాలు, కులతత్వం మహిళల పాలిట శాపంగా మారుతున్నాయన్నారు. అంతకు మునుపు ప్రగతి స్వచ్ఛంధ సంస్థ డైరెక్టరు కేవీ రమణ మాట్లాడుతూ గిరిజన కాలనీల్లో నేటికీ 80శాతం బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. ఈ బాల్య వివాహాలు గిరిజనుల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం తమ సంస్థ 2004వ సంవత్సరం నుంచి పని చేస్తోందన్నారు. అనంతరం బాల్య వివాహాలు చేసుకుని ఇబ్బందులు పడుతున్న శైలజ, షేక్ సారా అఫ్రీన్, పవిత్రతో పాటు మరికొందరు తమ సమస్యలు మీడియాకు వెల్లడించారు.




ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు

తిరుపతి సిటీ : ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. స్థానిక సెంట్రల్ బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమానికి ఆర్టీసీ ఈడి బ్రహ్మానందరెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పి కాటమరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెకానిక్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు ఇతర సిబ్బంది అందరూ సమిష్టిగా కషిచేసి ఎటువంటి ప్రమాదాలకూ తావులేని విధంగా పని చేయాలని కోరారు. సెల్ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే పద్ధతిని వీడాలని సూచించారు.

ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

తిరుపతి సిటీ : లావణ్య ఫెర్టిలిటీ హాస్పిటల్‌లో రిపబ్లిక్‌డే పురస్కరించుకుని ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి అధినేత్రి డాక్టర్ లావణ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, ఉచిత వైద్య పరీక్షలు చేపడుతున్నామన్నారు. సంతానం లేని వారు దిగులు పడాల్సిన పనిలేదని, దంపతులు తమను సంప్రదిస్తే వారి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్రదీప్ పాల్గొన్నారు.



నేడు రథసప్తమి

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో శనివారం జరుగనున్న రథసప్తమి పర్వదినానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో వాహనసేవలు మొదలవుతాయని తెలిపారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం, ఉదయం 11 నుంచి 12 గంటల వరకు గరుడ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనసేవలు జరుగుతాయన్నారు. వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్, పిఎసి-2, 4, వైకుంఠం క్యూ కాంప్లెక్సులో అన్నప్రసాద వితరణతోపాటు గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, టి, కాఫి, పాలు, మజ్జిగ అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

మాడ వీధుల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలన

రథసప్తమి సందర్భంగా శ్రీవారి ఆలయ మాడవీధుల్లో భద్రతా ఏర్పాట్లను టిటిడి సివిఎస్వో నరసింహకిషోర్, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన మండపం, మాడ వీధుల్లోని గ్యాలరీలు, అన్నప్రసాదాల పంపిణీ కోసం చేపట్టిన ప్రవేశమార్గాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

టిటిడికి ట్రాక్టర్ విరాళం


కర్ణాటకలోని భాగళ్‌కోటకు చెందిన శ్రీ సాయి అగ్రికల్చర్ ట్రేడర్స్ నిర్వాహకులు రూ.6.25 లక్షల విలువైన ట్రాక్టరును శుక్రవారం టిటిడికి విరాళంగా అందించారు. శ్రీవారి ఆలయం ముందు కొత్త వాహనానికి పూజలు నిర్వహించిన అనంతరం దాతలు టిటిడి తిరుమల డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ జానకిరామిరెడ్డికి వాహనతాళాలు అందజేశారు.

టిటిడి దేవస్థానమ్ మొబైల్ యాప్ ప్రారంభం

తిరుమల తిరుపతి దేవస్థానమ్ మొబైల్ యాప్‌ను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. దర్శన టికెట్లు, సేవా టికెట్ల బుకింగ్‌తో పాటు సమస్త సమాచారం అందులో నిక్షిప్తమై ఉంటుందని తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఛైర్మన్ మాట్లాడుతూ భక్తుల కోసం ఇప్పటివరకూ గోవింద మొబైల్ యాప్ ఉండేదని, దీన్ని మరింత ఆధునీకరించి మరిన్ని అప్లికేషన్లు పొందుపరచి నూతన యాప్‌ను రూపొందించామన్నారు. ఈ మొబైల్ యాప్ ద్వారా భక్తులు తిరుమల శ్రీవారి దర్శనం, సేవలు, వసతి, అంగప్రదక్షిణ, సర్వదర్శనం, శ్రీవారి సేవ బుక్ చేసుకోవచ్చన్నారు. విరాళాలు సైతం ఈ యాప్ నుంచి అందించవచ్చన్నారు. పుష్ నోటిఫికేషన్ల ద్వారా తిరముల శ్రీవారి ఆలయంలో జరిగే ఉత్సవాల వివరాలు ముందుగా తెలుసుకోవచ్చని, ఎస్వీబీసీ ప్రసారాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా చూడవచ్చని తెలిపారు.

శ్రీవారి ఆలయ బంగారు తాపడం పనులు వాయిదా

తిరుమల శ్రీవారి ఆలయ బంగారు తాపడం పనులను ఐదు నుండి ఆరు నెలల పాటు వాయిదా వేస్తున్నామని, త్వరలో మరో తేదీ నిర్ణయిస్తామని టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి ఛైర్మన్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో విమానగోపురం బంగారు తాపడం పనులను స్థానిక కాంట్రాక్టరు నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయకపోవడంతో ఆలస్యం అవుతోందని చెప్పారు. తిరుమలలో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా నిర్దేశిత వ్యవధిలో ఆనందనిలయం బంగారు తాపడం పనులు పూర్తి చేసేందుకు వీలుగా గ్లోబల్ టెండర్లకు వెళుతున్నామని, ఈ ప్రక్రియకు సమయం పడుతుండడంతో తాపడం పనులను వాయిదా వేశామని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా శ్రీవారి ఆలయంలో తాపడం పనులు పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు.



టిటిడి మొబైల్ యాప్ ప్రారంభం

పద్మశ్రీ అవార్డుతో బాధ్యత పెరిగింది

డిసెంబర్‌లోపు నూతన క్యాంపస్‌లోకి ఐజర్
వైరస్‌లను ఎదుర్కోడానికి అధునాతన ల్యాబ్
మీడియాతో ఐజర్ డైరెక్టర్ కెఎన్ గణేష్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

సైన్స్ పరిశోధనలను దేశవ్యాప్తంగా విస్తతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇండియన్ ఇనిస్టిటిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐజర్) లను తీసుకొచ్చిందని 2015 నుండి నేటి వరకు ఐజర్ ద్వారా మానవాళికి ఉపయుక్తంగా ఉండే ఉత్తమ సైన్సు పరిశోధనలను వెలుగులోకి తీసుకొస్తున్నామని తిరుపతి ఐజర్ డైరెక్టర్ కెఎన్ గణేష్ తెలిపారు. శుక్రవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని ఐజర్ ట్రాన్సిట్ క్యాంపస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు పద్మశ్రీ అవార్డు పురస్కారం ప్రకటించడంతో మరింత బాధ్యతగా సైన్స్ పరిశోధనల పట్ల ముందుకెళ్తానని డైరెక్టర్ గణేష్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీ విభజన తరువాత ఏపీకి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉన్నత విద్య ఇనిస్టిట్యూట్ లను నెలకొల్పడానికి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 2015 వ సంవత్సరంలో శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన భవనాన్ని పరిశీలించి ఇక్కడ తాత్కాలిక భవనంలో తిరుపతి ఐజర్ ప్రారంభం అయిందన్నారు. కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోని కేంద్ర క్యాబినెట్ అప్రూవల్ తో ఐజర్ సొంత క్యాంపస్ నిర్మాణానికి నిధులు కేటాయించుకోగలిగామన్నారు. ఈ ఏడాది చివరిలోపు నూతన ఐజర్ క్యాంపస్ లోకి అడుగుపెడుతున్నామన్నారు. కరోనా సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నామని అటు తర్వాత 2021లో దాదాపు 80 శాతం యధావిధి కార్యకలాపాలను ఐజర్ కొనసాగించిందన్నారు. భవిష్యత్తులో అత్యంత ఉపయోగకరమైనటువంటి విద్యుత్తు, వ్యవసాయం, జీవావరణ-పర్యావరణంపై ఐజర్ ఐఐటి సంయుక్తంగా పరిశోధనలను చేయడానికి నిర్ణయించామన్నారు. ఐజర్ ఐఐటి సంయుక్తంగా అమరరాజా బ్యాటరీస్ సంస్థతో లిథియం బ్యాటరీలను రీసైక్లబుల్ చేయడానికి, ఆచార్య ఎన్జీరంగా వర్సిటీ వారితో తక్కువ నీటి సరఫరాతో నూతన క్రాప్‌లపై పరిశోధనలు చేయడానికి నిర్ణయించామన్నారు. ఇటీవల వైరస్ ల వలన మానవాళి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని, వాటిని పరీక్షించేందుకు, తిరిగి పునరావతం కాకుండా చేయడానికి అధునాతన ల్యాబ్ లను ఏర్పాటు చేయనున్నామన్నారు. నేరాల శోధనకు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ను కూడా ఏర్పాటు చేయడానికి పోలీసు విభాగం నుండి అడిగారన్నారు. తిరుపతి నేడు ప్రతిష్టాత్మక యూనివర్సిటీలు, ఇనిస్టిట్యూట్లతో ఎడ్యుకేషనల్ హబ్ గా మారిందని, జర్నలిస్టులు కూడా సైన్స్ జర్నలిజం పట్ల అవగాహన కలిగి ఉండాలని డైరెక్టర్ గణేష్ అభిప్రాయపడ్డారు. తిరుపతి ఐజర్ లో నిష్ణాతులైన ప్రొఫెసర్లు ఉండడంతో నూతన తిరుపతి ఐజర్ ఖ్యాతిని అనతి కాలంలోనే విశ్వవ్యాప్తం చేయడానికి ఉపకరించిందన్నారు. మొదట్లో దేశంలో ఐజర్ లు ఏర్పాటు చేసినప్పుడు విద్యార్థుల నుండి తగిన ఆసక్తి లేదని, నేడు ఇక్కడ విద్యానభ్యసించడం గౌరవంగా ఉందనే స్థాయికి తీసుకెళ్లామన్నారు. 250 ఎకరాల నూతన క్యాంపస్ లో హై లెవెల్ లేబరేటరీస్, లెక్చర్ రూమ్స్, మొదటి ప్రాధాన్యతగా క్యాంపస్ మొత్తం అనేక రకాల మొక్కల, వక్షజాతుల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గ్రీనరీ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఐజర్ రిజిస్ట్రార్ డాక్టర్ సిపి. మోహన్ కుమార్ పాల్గొన్నారు.



రోజాను తరిమి తరిమి కొడతాం : జనసేన

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): అదుపులేని నోటితో తమ జనసేనానిని ఇష్టం వచ్చినట్టు విమర్శిస్తున్న మంత్రి అకిల రోజాను అధ్యక్షుని తరిమితరిమి కొడతామని జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, వీరమహిళలు కర్పూర లక్ష్మి, నవ్వరెడ్డి, చందన, విజయరెడ్డిలు హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ తమ అధినేత వారాహి వాహన ప్రారంభ పూజ కార్యక్రమాన్ని విమర్శిస్తున్న టిడిపితో సెట్టు, బిజెపితో మ్యాచులను తమ జనసేనాని ఫాలో అవుతున్నారని రోజా మాట్లాడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే పవన్ ప్యాకేజీ తీసుకున్నారని నిరూపించాలని సవాల్ విసిరారు.

బహుజనులను చైతన్యపరచడమే లక్ష్యం



ప్రజాశక్తి -గూడూరు: బహుజనులను చైతన్యపరచి వారిని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ముందుకు తీసుకెళ్లడమే చైతన్య రథయాత్ర లక్ష్యమని యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగ రవి అన్నారు. గూడూరులో చైతన్య రథయాత్రను శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ ప్రారంభించారు. రథయాత్రను బహుజనులు విజయవంతం చేయాలని కోరారు. వెలగపల్లి వరప్రసాద్ మాట్లాడుతూ డేగ రవి రాఘవేంద్ర ఎంతో బృహత్తరమైన కార్యాన్ని చేపట్టారన్నారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, జాతీయ ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, మాకాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంజయ్ కుమార్‌పై క్రిమినల్ కేసు పెట్టాలి

తిరుపతి(మంగళం): బీసీ సామాజిక వర్గానికి చెందిన జగిత్యాల మునిసిపాలిటీ చైర్పర్సన్ భోగ శ్రావణిని రాజకీయంగా వేధింపులకు, అవమానాలకు గురిచేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను తక్షణమే అరెస్ట్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని, బీఆర్ ఎస్ పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని జాతీయ చేనేత ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సుంకర చిన్నరెడ్డిబాబు డిమాండ్ చేశారు. ఓ మహిళ చైర్మన్ను రాజకీయంగా అణగదొక్కాలని దురుద్దేశంతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిగజారుడు రాజకీయాలకు తెరదీశారన్నారు.

అధికారం కోసమే లోకేష్ పాదయాత్ర

తిరుపతి(మంగళం): నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర కేవలం అధికారంలోకి రావడానికి మాత్రమేనని వైయస్సార్సీపీ రైతు విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బి ఆది కేశవుల రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. కుప్పం నియోజకవర్గం నుండి ఇచ్ఛాపురం వరకు వారు పొర్లుదండాల యాత్ర చేసినా అధికారంలోకి రావడం జరగదని జోస్యం చెప్పారు.

కార్మికులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

తిరుపతి సిటీ: ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బీసీ హరీష్ నాయుడు డిమాండ్ చేశారు. బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవనంలో సమావేశం జరిగింది. వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవన్ బాలాజీ, భాను ప్రకాష్ రెడ్డి, మురగయ్య, వెంకటరాయలు పాల్గొన్నారు.

మెకానికల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అనారోగ్యంతో బాధపడుతున్న మెకానిక్ కుటుంబానికి టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ సంఘం అధ్యక్షులు మునిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐక్యంగా ఉన్నాము కాబట్టి, ఈ రోజు మనం మన తోటి మెకానిక్‌కు ఏ సమస్యలోనైనా సహాయం చేయగల స్థితిలో ఉన్నామన్నారు. జ్యోతి థియేటర్ రోడ్డుకు చెందిన మెకానిక్ సోదరుడు శ్రీనివాసులు గుండెపోటుతో చికిత్స పొందుతున్నాడు. పేదవాడైన అతని కుటుంబానికి టూ వీలర్స్ అసోసియేషన్ తరుపున తమ వంతు సహాయంగా 10వేలు అందించమన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగవ్వాలని కోరుకున్నారు.

అవినీతి రహిత సమాజం కోసం కృషిచేయాలి

తిరుపతి సిటీ : సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలు అరికట్టి అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా నిరంతరం కృషి చేయాలని మీర్ టీవీ చైర్మన్ షేక్ సయ్యద్ మీర్ తెలిపారు. శుక్రవారం ఓ ప్రైవేటు హోటల్లో మీర్ టీవీ ఆధ్వర్యంలో అవినీతి నిరోధం అనే అంశంపై సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సంక్షేమ పాలనతో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ .జగన్మోహన్ రెడ్డి అవినీతి నిర్మూల కోసం పటిష్ట చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

శస్త్రచికిత్సలకు 187 మంది ఎంపిక

తిరుపతి సిటీ : స్విమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాణదాన ఉచిత శస్త్ర చికిత్సలకు 187 మంది పేద రోగులు ఎంపికయ్యారని డైరెక్టర్ డాక్టర్ బి వెంకమ్మ తెలిపారు. శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో శుక్రవారం స్విమ్స్ డైరెక్టర్ డాక్టరు బి. వెంగమ్మ ఆధ్వర్యంలో ప్రాణదాన కమిటీ సమావేశం నిర్వహించరు. టిటిడిఎస్సి ప్రాణదాన ట్రస్టు ద్వారా పేద రోగులకు ఉచితంగా శాస్త్ర చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు రామ్, మురళీధర్, వెంకట్ పాల్గొన్నారు.

రహదారి నియమాలు పాటించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వాహన చోధకులు రహదారి నియమాలు తప్పక పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించారు. సందర్భంగా ర్యాలీ చేపట్టి రహదారి నియమాలను ప్రజలకు వివరించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ వర్ధన్ రెడ్డి, వన్ టౌన్ ఎస్ఐ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసమే యువగళం పాదయాత్ర



పాదయాత్రలో లోకేష్‌తో భానుప్రకాష్



రేణిగుంటలో టెంకాయలు కొడుతున్న టీడీపీ నేతలు



శ్రీకాళహస్తిలో...



గూడూరులో....

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్ర భవిష్యత్తు కోసమే కుప్పంలో నారా లోకేష్ యువగళం మహా పాదయాత్ర ప్రారంభించారని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. కుప్పంలో యువగళం మహా పాదయాత్రకు నగరి నియోజకవర్గ టీడీపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసమే నారా లోకేష్ 4వేల కిలోమీటర్ల దూరం లక్ష్యంతో 400 రోజుల పాటు నడిచే విధంగా యువగళం మహాపాదయాత్ర చేపట్టారన్నారు. కుప్పంలో యువగళం మహాపాదయాత్రకు మొదటి అడుగు పడిందని.. ఇది వైసీపీ దుష్టపరిపాలనకు ముగింపు పలికే పాదయాత్ర అని తెలిపారు. రాష్ట్రంలో పెరిగిపోతున్న నిరుద్యోగుల సమస్యలపై గళం విప్పేందుకు.. రాష్ట్రం నుంచి పారిపోతున్న పెట్టుబడులను నిలువరించేందుకు యువగళం పాదయాత్ర వెన్నుముకలా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో దశలవారీ మద్యనిషేధం అని పైకి చెబుతూ... గంజాయి, మద్యంతో యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న వైకాపా పరిపాలనకు చరమగీతం పాడేందుకు యువగళం పాదయాత్ర మొదలుపెట్టారన్నారు. రాష్ట్రంలో కరువైన శాంతిభద్రతలతో అల్లాడిపోతున్న ఆడబిడ్డలకు రక్షణ కవచంలా నిలిచేందుకు నారా లోకేష్ యువగళం పాదయాత్రతో రాష్ట్రమంతటా తిరగనున్నారన్నారు. వైకాపా చెత్త పరిపాలనతో అప్పుల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలన్న ఆవశ్యకతను ప్రజలకు వివరించడానికి పాదయాత్ర మొదలుపెట్టారని వివరించారు. మహాపాదయాత్రలో నగరి నియోజకవర్గ టీడీపీ కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రేణిగుంట : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పేరుతో పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర మొదలు పెట్టిన సందర్భంగా రేణిగుంట పట్టణంలోని శుక్రవారం నడివీధి గంగమ్మ ఆలయం వద్ద 101 టెంకాయలు కొట్టి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా సాగాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు. కార్యక్రమంలో నాయకులు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, పుష్పనాధన్, రవికృష్ణన్ రెడ్డి , సుబ్రమణ్యం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని, గూడూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ప్రస్తుత ఇన్‌ఛార్జి డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు గాంధీనగర్ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మోదుగుచెన్నమ వరసిద్ధి వినాయక స్వామి గుడిలో పూజలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, నిమ్మకాయల నరసింహులు, వాటంబేడు శివకుమార్, పాలిచర్ల గ్రామం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు రాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ దిగ్విజయంగా పాదయాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకుల రావూరి సురేంద్ర , ఏసుప్రభు పెంచలయ్య ,బట్టేపాటి వెంకట కృష్ణయ్య శ్రీపాదం ఉదయ్ కుమార్, అంకిరెడ్డి రమేష్ రెడ్డి ,దాసం శ్యాంబాబు, పుత్తూరు వెంకటేశ్వర్లు, బొద్దు శీను, నెలపాటి పెంచల ప్రసాద్, శంకర్, సోగా శ్రీనివాసులు, చిట్టేటి అంకయ్య ఒలివి రవీంద్ర ఎస్కే మస్తాన్ ఏదుమలై ,ఎం రమణయ్య పెంచలయ్య, జనార్ధన్ హరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో...

శ్రీకాళహస్తి: యువగళం పేరిట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన పాదయాత్రకు శ్రీకాళహస్తి ప్రాంత టిడిపి ఎస్సి విభాగం నాయకులు శుక్రవారం హాజరయ్యారు. ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపీనాథ్, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మెరిమి వెంకటసుబ్బయ్య, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కల రమేష్, భాస్కర్, పాల్గొణ గారు, బాలరాజు యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు.

యువతకు దిక్సూచి 'యువ గళం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేక అల్లాడిపోతున్న నిరుద్యోగ యువతకు నారా లోకేష్ చేపట్టిన 'యువ గళం' పాదయాత్ర ఒక దిక్సూచి కాబోతుందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు శుక్రవారం పేర్కొన్నారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగాల కల్పన చేయాల్సిన జగన్ ప్రభుత్వం, ఉన్న పరిశ్రమలను వెళ్ళగొట్టి యువతరానికి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. ఏటా డియస్సీ నిర్వహించి, ఉపాధ్యాయ నియామకాలు క్రమం తప్పకుండా చేపడతానని చెప్పి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన జగన్త ప్రభుత్వం నిరుద్యోగులను నిలువునా ముంచిందని మండిపడ్డారు. నారాయణ, ఖాదర్ భాషా, బాలసుబ్రమణ్యమ్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలు .. ప్రజా సేవాలయాలు..!

ప్రజాశక్తి- పిచ్చాటూరు: సచివాలయాలు .. ప్రజా సేవాలయాలని.. ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం దొరుకుతోందని.. కనీసం సచివాలయాలకు రాకుండానే వాలంటీర్ల వ్యవస్థతో ఇంటివద్దనే ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందుతున్నారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఆయన పర్యటించారు. టీడీపీ కంచుకోట అయిన గోవర్ధనగిరి పంచాయతీలో కోనేటి ఆదిమూలానికి జన నీరాజనం పలికారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ కె.జయచంద్రనాయుడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని వైకాపా ప్రభుత్వ పథకాలను ఎమ్మెల్యేలతో కలిసి ప్రజలకు వివరించారు. మాజీ ఎమ్మెల్సీ





జయచంద్రనాయుడు కుమారుడు కళ్యాణి చక్రవర్తి ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి శాలువాతో స్వాగతం పలికారు. నూతనంగా నిర్మాణం చేసిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పరిపాలన కార్యక్రమంలో భాగంగా గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున అందిన సంక్షేమ పథకాలు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్, ఎంపీపీ రేఖా, జడ్పీటీసీ విష్ణుప్రియ, వైసీపీ మండల కన్వీనర్ హరిశ్చంద్రారెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.భాస్కర్ నాయుడు, ఎంపీటీసీ రమేష్ రాజు, వేలు, సుబ్రమణ్యం, పాలపద్మనాభం, తొప్పయ్య, మోహన్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి -గూడూరు : చిన్న మొత్తాల పొదుపు పథకాల ద్వారా పోస్ట్ ఆఫీస్ అన్ని రకాల పథకాలను ప్రజలు అందరికి చేరువయ్యేలా కషి చేస్తుందని.. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని గూడూరు పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్ ఎస్ వి ఏ కే కుమార్ తెలిపారు. ప్రధాన తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "బాలిక సంరక్షణ ఆవశ్యకత ను వివరించారు. ఈ చిన్న మొత్తాల పొదుపు ప్రజలందరికి మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఆడపిల్లల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన సుకన్య సమద్ధి ఖాతా, నెలసరి ఆదాయ పథకం, సీనియర్ సిటిజన్స్ కు అనేక ప్రత్యేక పథకాలను రూపొందించారని.. వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. సుకన్య సమద్ధి ఖాతా లో ప్రతి 10 సంవత్సరాల బాలికకు తెరవాలని ఉద్దేశంతో తపాలాశాఖ చర్యలు తీసుకుంటోంది అని చెప్పారు. కేవలం రూ.399 లకే ఒక సంవత్సరానికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ పథకంలో ఇప్పటికే చాల మంది భాగస్వాములు అయ్యారని, ఇంకా వెంటనే ఈ పథకంలో చేరాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయసు కలవారు ఎవరైనా ఈ పథకంలో చేరవచ్చు అని తెలిపారు. వివరాల కోసం సమీప పోస్ట్ ఆఫీస్ లను , పోస్ట్ మేన్ లను గానీ సంప్రదించ వచ్చునని తెలిపారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించండి

తిరుపతి టౌన్ : స్కిల్ డెవెలప్‌మెంట్ ద్వారా యువతకు శిక్షణ , ఉపాధి అవకాశాల కల్పన, బాల్య వివాహాల నియంత్రణ , మాతా, శిశు మరణాలు జరగకుండా చూడాలని సి.ఎస్. జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అమరావతి నుండి సంబందిత శాఖల కార్యదర్శులతో కలసి అన్నిజిల్లాల కలెక్టర్లతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి హాజరయ్యారు. అనంతరం సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించిన అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సమీక్షలో డి ఎల్ పి ఓ సుశీలా దేవి , స్కిల్ డెవెలప్ మెంట్ అధికారి శ్యాం మోహన్ , డి ఎం హెచ్ ఓ శ్రీహరి పాల్గొన్నారు.

లాయర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి -గూడూరు : కాకినాడలో న్యాయవాది అన్నపూర్ణపై దాడి చేయడం హేయనియమని గూడూరు సీనియర్ న్యాయవాది గోపికష్ణ పేర్కొన్నారు. న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ గూడూరు కోర్టులో లాయర్లు శుక్రవారం విధులను బహిష్కరించారు. ఇటువంటి దాడి ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమాజానికి అతి చేరువుగా ఉండే లాయర్లపై దాడులు జరగడం బాధాకరమని.. భవిష్యత్తులో ఇటువంటి దాడి ఘటనలు జరగకుండా చట్టప్రకారం శిక్షించాలని కోరారు. న్యాయవాదులు అల్లి విజయ్ భాస్కర్, ఉమా శంకర్, వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీకృష్ణదేవరాయుల జయంతి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి ప్రకాశం మునిసిపల్ పార్క్‌నందు గల శ్రీకష్ణదేవరాయలు విగ్రహానికి అయన జయంతి సందర్భంగా తిరుపతి కాపు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాపుసంక్షేమ సేన నుండి ఆర్కాట్ కష్ణప్రసాద్, బలిజ జెఏసి నుండి నీలం బాలాజీ, కాపునాడు నుండి సరితా నాగరాజ రాయల్ ముఖ్యఅతిధులుగా విచ్చేసారు. బలిజ కులానికి న్యాయం జరగాలంటే రాష్ట్రంలో రాయల పాలన రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డా. కరుణానిధి, జి.ఎస్. ప్రసాద్, ఆళ్వార్ మురళి, చింతకాయల కష్ణయ్య పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: రామకష్ణాపురం పంచాయతీ కసింకుప్పం గ్రామంలో శ్రీరామ్ గోపి రాయల్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకష్ణదేవరాయల 552వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకష్ణదేవరాయల కీర్తిని, పరిపాలన, చరిత్ర, పోషణలో సాహిత్యం, రచనలు గురించి కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మునికష్ణయ్య రాయల్, బాబు రాయల్ , గంగయ్య రాయల్, జగ్గయ్య రాయల్ , నాదముని రాయల్, కోదండ రాయల్, చిన్నబ్బ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలపై క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాశక్తి - సోమల: స్వయం సహాయక సంఘాల్లో మహిళల అభివృద్ధి తీరుపై జాతీయ స్థాయి బృందం సభ్యులు శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. శుక్రవారం సదుం మండలం జాంద్రపేటలోని స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్న ఉదయ్ భాస్కర్ సంఘంలో సభ్యురాలు ఎ.అరుణ పాడిపశువుల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందిన తీరును వివరించారు. తాను ఆరు పాడి పశువుల పోషణ ద్వారా నెలకు 22వేల రూపాయల ఆదాయం సమకూరుతుందన్నారు. రోజుకు ఉదయం సాయంత్రం 30 లీటర్ల పాలను తీస్తానని, తన భర్త సహకారం ఇస్తారని తెలిపారు. సంఘంలో రెండు లక్షల రూపాయలు రుణం పొందానని, దీంతోపాటు స్త్రీ నిధి కింద 50వేల రుణం పొందానని తెలిపారు. జాంద్రపేటకు చెందిన చేనేత కార్మికురాలు ఎస్.సునీత మగ్గాలు వేయడం ద్వారా జీవనోపాధి ఏర్పరచుకున్న తీరును సభ్యులు పరిశీలించారు. ఒక చీరను మగ్గం మీద నేయడానికి నాలుగు రోజులు పడుతుందని, వెంకటగిరి నుంచి మెటీరియల్ తెచ్చుకుంటామని, ఆదర్శ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా లక్షా 50వేలు, విఐ కింద లక్ష, పొదుపు కింద లక్ష రుణం పొంది ఆర్థికాభివృద్ధి చెందినట్లు తెలిపారు. సంతలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. అనంతరం యర్రాతివారిపల్లి సచివాలయాన్ని పరిశీలించారు. ఈ సచివాలయ పరిధిలో 36 స్వయం సహాయక సంఘ సభ్యుల్లో 363 మంది ఉన్నారని, రుణాలు పొంది ఆవులు, గొర్రెలు, మేకలు, చీరల వ్యాపారం చస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని డిఆర్‌డిఎ పీడీ వివరించారు. గొంగివారిపల్లిలో సునంద టెర్రకోట బొమ్మల తయారీ యూనిట్‌ను సభ్యులు పరిశీలించారు. పథకాల అమలు తీరు పారదర్శకంగా ఉందని జాతీయ స్థాయి బృందం సభ్యులు శిశిరకుమార్ సాహు, సత్యబర్త్ బెహ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో డిఆర్‌డిఎ పీడీ తులసి, గంగాభవాని, జడ్‌పిసిఇఒ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి బాలాయపల్లి : రీ సర్వేతో ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం జరుగుతా యని తహశీల్దారు అజ్మీత్తుల్లఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటరెడ్డి గ్రామంలో రీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో పూర్తివివరాలు తెలుసుకుని సర్వే చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో క్షేత్రస్థాయి పాల్గొన్న సర్వేయర్ల కు రెవిన్యూ సిబ్బంది చేస్తున్న సర్వేను పరిశీలించి తగు సలహాలు సూచనల ఇచ్చారు.